RNI NO : TELTEL/2023/88524

మెదక్ టుడే దిన పత్రిక

ఎడిటర్ : సిహెచ్. శివకుమార్ సంపుటి : 04 సంచిక : 200
ఆదివారం, జులై 05, 2026, పేజీలు - 4 వెల : 2/-

నువ్వు పక్కనున్నప్పుడు
ఇచ్చే విలువ కంటే..
నువ్వు లేనప్పుడు
నీకు ఇచ్చే విలువే అవతలి వాళ్ల
మనసులో నీ స్థానం ఏంటో
తెలియజేస్తుంది

# మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే..
## అప్పుల రాష్ట్రంగా మార్చారు

**- సీఎం రేవంత్ రెడ్డి**



**నాగర్‌కర్నూల్, జులై 4:** దొరలకు సమస్యలపై అవగాహన ఉండకపోవచ్చని.. పేదల మధ్య పెరిగిన తనకు సమస్యలు తెలియవా? అని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. తట్ట పనికి, మట్టి పనికి మనమే కావాలి.. కానీ, పరిపాలనకు పాలమూరు బిడ్డలు పనికిరారా అంటూ ఆవేదన వ్యక్తం చేశారు. భూమికి, విత్తనానికి మధ్య బంధం ఎలా ఉంటుందో.. పేదవాడికి, పాలన చేసేవాడికి మధ్య అదే బంధం ఉంటుందని పేర్కొన్నారు. అహంకారులకు బుద్ధి చెప్పాలా? వద్దా? అని ప్రశ్నించారు. గద్దర్ అన్నను గడీ ముందు నిలబెట్టినవారికి ఉరిశిక్ష వేసినా తక్కువే అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రజాప్రతినిధిగా 20 ఏళ్లు పూర్తి చేసుకున్న సం దర్భంగా నాగర్‌కర్నూల్ జిల్లాలోని మిడ్జిల్‌లో శనివారం కృతజ్ఞత సభ జరిగింది. సభలో సీఎం రేవంత్ మాట్లాడుతూ.. 'మిగులు బడ్జెట్‌తో అప్పగిస్తే.. అప్పుల రాష్ట్రంగా మార్చారు. పదేళ్లలో కేసీఆర్ కుటుంబంలో వారికే పదవులు వచ్చాయి. ప్రజా పా లన ఎందుకు పోవాలో ఎక్కడికక్కడ చర్చ పెట్టండి. రేషన్ కార్డులు, సన్నబియ్యం ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? ఉచిత కరెంట్ ఇచ్చినందుకు ప్రజాపాలన పోవాలా? గంజాయి, డ్రగ్స్‌ను నియంత్రించినందుకు ప్రజాపాలన కోరుకుంటున్నారు.

### మెల్‌బోర్న్ పర్యటనకు ముందు ప్రధాని మోదీకి
# డెత్ వార్నింగ్



**ఆస్ట్రేలియా:** భారత ప్రధాని నరేంద్ర మోదీ త్వరలో ఆస్ట్రేలియా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో సోషల్ మీడియా వేదికగా బెదిరింపులు వచ్చా యి. మెల్‌బోర్న్ మీట్స్ మోదీ పేరిట జరగనున్న ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొననున్నారు. ఈ కార్యక్రమాల ప్రమోషన్ కోసం ఉద్దేశించిన ఒక ఫేస్ బుక్ పోస్టుకు కామెంట్ రూపంలో నిందితులు ఈ బెదిరింపులకు దిగారు. అబూ ముస్తాఫా పేరిట ఉన్న అకౌంట్ నుంచి నిందితులు ఈ పోస్టు పెట్టారు. 'స్టేడియం రూఫ్‌టాప్‌ను మూసేస్తే మంచిది. ఈ కార్యక్రమానికి మోదీ రావడమంటే మృత్యువు కోసం వస్తున్నట్టే' అని కామెంట్ చేశారు. ఈ ఘటనపై ఆస్ట్రేలియా ఫెడరల్ పోలీసులు ఇప్పటికే రంగంలోకి దిగారు. ఏ ఐపీ అడ్రస్ నుంచి ఈ పోస్టు వచ్చిందో గుర్తించారు. అయితే, ఈ ఉదంతంలో ఎవరినైనా అరెస్టు చేశారా? లేదా? అనేది ఇంకా తెలియాల్సి ఉంది. ఈ ఘటనను తీవ్రంగా పరగణి స్తున్నామని ఆస్ట్రేలియా అధికారులు తెలిపారు. పలు దర్యాప్తు సంస్థలు ఈ ఘటనపై వివిధ కో ణాల్లో దర్యాప్తు చేస్తున్నాయి. ఇక ప్రధాని మోదీ జులై 8–10 మధ్య ఆస్ట్రేలియాలో పర్యటి ంచనున్నారు. జులై 9న మెల్‌బోర్న్ మీట్స్ మోదీ ఈవెంట్‌లో పాల్గొంటారు.

### అప్పులపై భట్టి అసత్యాలు
# చెబుతున్నారు

**: హరీశ్ రావు**



**హైదరాబాద్, జులై 4:** తెలంగాణ రాష్ట్ర అప్పులపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అసత్యాలు చెబుతున్నారని, హామీల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకే గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని మాజీ మంత్రి హరీశ్ రావు అన్నారు. రాష్ట్రంలో లేని అప్పులను ఉన్నట్టుగా చూపిస్తూ కాంగ్రెస్ నేతలు గోబెల్స్ ప్రచారం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. ప్రభుత్వం ఎదుర్కొంటున్న వైఫల్యాల నుంచి, తమపై జరుగుతున్న డ్యామేజ్ నుంచి తప్పించుకునేందుకే భట్టి విక్రమార్క ఇప్పుడు కొత్త డ్రామాలకు తెరలేపారని, అందులో భాగమే ఇలా మాట్లా డుతున్నారని హరీశ్ రావు ఎద్దేవా చేశారు. హరీశ్ రావు మాట్లాడుతూ.. 'ఎన్నికల ముందు ప్రజలను ఆకట్టుకోవడానికి కాంగ్రెస్ నేతలు అడ్డగోలుగా హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక వాటిని అమలు చెబుతున్నారు.

### 20 ఏళ్ల రేవంత్ రాజకీయ ప్రస్థానం..
# శుభాకాంక్షలు చెప్పిన బండి సంజయ్

**హైదరాబాద్, జులై 4:** ప్రజా జీవితంలో రెండు దశాబ్దాలు పూర్తి చేసుకున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈరోజు(శనివారం) మీడియాతో మాట్లాడుతూ.. కేసీఆర్, రేవంత్‌రెడ్డి ఇద్దరూ కూడా కష్టపడి పైకొచ్చినవారే అని అన్నారు. సీఎం రేవంత్ 6 గ్యారంటీలు అమలు చేయాలని కోరారు. ా×= పేరుతో కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తోందని ఆరోపించారు. హిందువుల ఓట్లను తొలగించే కుట్ర జరుగుతోందని కేంద్ర మంత్రి విమర్శించారు. ఇదే జరిగితే తెలంగాణలో హిందువులే మైనారిటీలయ్యే ప్రమాదం ఉందన్నారు. మజ్లిస్‌తో కుమ్మక్కై హిందువుల ఓట్లు తొలగించే కుట్ర జరుగుతోందని మండిపడ్డారు. అధికారులకు ప్రభుత్వం సహకరించడం లేదని బండి సంజయ్ పేర్కొన్నారు.



### మీరు నన్ను ఆపాలనుకుంటే.. చంపాల్సిందే..
# తిరుగుబాటుదారులకు మమత సవాల్..

**కోల్‌కతా, జులై 4:** రాజకీయంగా తనను అడ్డుకోవడం ఎవరి వల్లా సాధ్యంకాదని, తనను ఆపాలంటే తన ప్రాణాలు తీయాల్సిందేనని పశ్చిమ బెంగాల్ మాజీ ముఖ్యమంత్రి, తృణమూల్ కాంగ్రెస్ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ తేల్చి చెప్పారు. పార్టీని వీడి తిరు గుబాటు చేస్తున్న నాయకులను ఆమె ద్రోహులుగా అభివర్ణించారు. పార్టీ అధికారిక గుర్తు తన వైపు ఉన్న నమ్మకస్థుల వద్దే ఉంటుందని చెప్పారు. శనివారం మమత మాట్లాడుతూ.. 'పార్టీ సింబల్ ఎక్కడికీ పోదు. మీరు నన్ను ఆపాలని అనుకుంటే.. నన్ను చంపాల్సిందే. చంద్రిమా భట్టాచార్య ఈ రోజు రాజీనామా చేశారు. ఆమె ఇక్కడి పరిస్థితులపై ముందుగానే నాకు సమాచారం ఇచ్చారు. రాజీనామా చేస్తానని కూడా చెప్పారు. ఆమె కుమారుడు యాంటీ తృణమూల్ గుంపులో చేరాడన్న కారణంతోనే చంద్రిమా భట్టాచార్య రాజీనామా



చేశారు. అది ఆమె ఇష్టం. ఆమెకు ఆ స్వేచ్ఛ ఉంది. కానీ, నేను మాత్రం వాళ్లతో చేతులు కలపను. నేను బీజేపీ ముందు తలవంచను. బెదిరింపులకు నా పార్టీ లొంగదు' అని తేల్చి చెప్పారు. పార్టీ ఆఫీస్ స్వాధీనంపై మమత ఆగ్ర హం..తృణమూల్ కాంగ్రెస్ పార్టీ బహిష్కృత ఎమ్మెల్యే రితబ్రత బెనర్జీ నేతృత్వంలోని తిరుగుబాటు వర్గం కోల్‌కతాలోని పార్టీ ప్ర ధాన కార్యాలయాన్ని శుక్రవారం స్వాధీనం చేసుకుంది. ఈ విష యంపై మమతా బెనర్జీ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆమె మా ట్లాడుతూ.. 'నిన్న తృణమూల్ కాంగ్రెస్ కార్యాలయానికి వెళ్లి దానికి తాళం వేసిన వారికి నేను ఒకటే చెబుతున్నాను. మేము ఆ కార్యాలయాన్ని అద్దెకు తీసుకున్నాము. అది అక్టోబర్ 2027 వరకు మాకు లీజుకు ఇవ్వబడింది. తల్లి, మట్టి, ఎవరూ చేసుకోలేరు' అని ఆమె అన్నారు.

# కవిత కొత్తపార్టీకి ఈసీ షాక్..
### పేరు మార్చాలని ఆదేశాలు



**హైదరాబాద్, జులై 4:** కల్వకుంట్ల కవిత స్థాపించిన 'తెలంగాణ రక్షణ సేన' (టీఆర్ఎస్) పార్టీకి కేంద్ర ఎన్నికల సంఘం షాక్ ఇచ్చింది. కవిత కొత్త పార్టీ పేరును మార్చాలంటూ ఈసీ ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ రక్షణ సేన పేరుపై ప్రజల నుంచి అభ్యంతరాలు వెల్లువెత్తుతున్నాయని ఎలక్షన్ కమిషన్ పేర్కొంది. 15 రోజుల్లో మూడు ప్రత్యామ్నాయ పేర్లు సమర్పించాలని ఆదేశించింది. లేని పక్షంలో దరఖాస్తును మూసివేస్తామని హెచ్చరించింది. టీఆర్ఎస్ పేరును కొనసాగించేందుకు వీల్లేదంటూ కవితకు ఈసీ లేఖ రాసింది. పేరు వివాదంతో కవిత కొత్త పార్టీ రిజిస్ట్రేషన్‌కు తీవ్ర అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో కొత్త పేర్లతో దరఖాస్తును సవరించాలని ఈసీ సూచించింది. ఈసీ లేఖపై కవిత స్పందించారు. తమకు అధికారికంగా ఈసీ నుంచి వచ్చిన రెండు అభ్యంతరాలకు సమాధానం ఇచ్చామని తెలిపారు.

### ఖమేనీ అంత్యక్రియల కోసం వీకాఫ్ ఇచ్చాం..
# ఇరాన్‌పై ట్రంప్ రెచ్చగొట్టే వ్యాఖ్యలు



**అమెరికా:** ఫిబ్రవరి 28 అమెరికా, ఇరాన్ సం యుక్తంగా ఇరాన్‌పై దాడులు ప్రారంభించిన మొదటి రోజే.. ఆ దేశ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ సహా కీలక నేతలు ప్రాణాలు కోల్పోయారు. దాదాపు 4 నెలల అనంతరం ఖమేనీకి అంత్యక్రియలు నిర్వహిస్తోంది ఇరాన్. టెహ్రాన్ చరిత్రలోనే తొలిసారి భారీ ఎత్తున ఆరు రోజుల పాటు ఈ కార్యక్రమం జరపడం గమనార్హం. అయితే, ఈ సమయంలో అమెరికా అధ్యక్షుడు ట్రంప్ మరోసారి తన నోటికి పనిచెప్పారు. ఫిబ్రవరి 28న అమెరికా– ఇజ్రాయెల్ దాడుల్లో మరణించిన ఇరాన్ సుప్రీం లీడర్ ఆయతుల్లా అలీ ఖమేనీ అంత్యక్రియలు శనివారం అధికారికంగా ప్రారంభమయ్యాయి. రాజధాని టెహ్రాన్ నగరం గ్రాండ్ మొసల్లా కాంప్లెక్స్‌లోని ఆయన పార్థివదేహానికి నివాళులర్పించేందుకు వేలాది మంది ఇరానియన్లు బారులు తీరారు. ఈ సమయంలో పుండుమీద కారం జల్లిన చందంగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కవ్వింపులకు పాల్పడ్డారు. సౌత్ డకోటాలో జరిగిన ఓ కార్యక్రమంలో ట్రంప్ మాట్లాడుతూ.. "మేము వెనుజులాను ఒక్క రోజులోనే ఓడించాం.. ఇరాన్‌ను చిత్తుగా ఓడించాం.. అందుకే వాళ్లు కాళ్లబేరానికి వచ్చారు.. రాజీకోసం ప్రయత్నిస్తున్నారు.

# అల్లూరి ఆశయాలే దేశానికి మార్గదర్శకం

**: పవన్ కల్యాణ్**

**అమరావతి, జులై 4 :** మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఘన నివాళులు అర్పించారు. వీర యోధుడు అల్లూరి సీతారామరాజు జయంతి సందర్భంగా, ఆ స్వాతంత్ర్య సమ రయోధుడికి ప్రగాఢ నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు. స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ పాలనను ధైర్యంగా ఎదిరించి, గిరిజన ప్రజల హక్కులు, గౌరవం కోసం తన జీవితాన్ని అంకితం చేశారని కొనియాడారు. ఈ మేరకు ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ పోస్టు పెట్టారు. భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో అల్లూరి సీతారామరాజు చిరస్థాయిగా నిలిచిపోయారని పవన్ కల్యాణ్ ప్రశంసించారు. ఆయన పోరాటం



కేవలం ఒక ఉద్యమం మాత్రమే కాదని చెప్పారు. ధైర్యం, త్యాగం, దేశభక్తిని ఎన్నటికీ మరిచిపోలేమని అన్నారు. అల్లూరి ఆశయాలే దేశానికి మార్గదర్శకమని వ్యాఖ్యానించారు. స్వాతంత్ర్యాన్ని కాపాడాలంటే బాధ్యతతో జీవించాలని... దేశాన్ని బలోపేతం చేయాలంటే సేవాభావంతో ముందుకు సాగాలని... సమాజం కోసం నిలబడటమే నిజమైన దేశభక్తి అని అల్లూరి సీతారామరాజు జీవితం మనకు నేర్పుతుందని చెప్పుకొచ్చారు. అందరం ఆ మహనీయుని ఆదర్శాల నుంచి స్ఫూర్తి పొంది, న్యాయం, సేవ, దేశభక్తి వంటి విలువలను ఆచరిస్తూ, అభివృద్ధి చెందిన భారతదేశ నిర్మాణంలో భాగస్వాములం కావాలని పవన్ కల్యాణ్ ఆకాంక్షించారు.

# ఉపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి తపస్



**చేగుంట జులై 4 మెదక్ టుడే న్యూస్**
తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర శాఖ పిలుపుమేరకు తపస్ చేగుంట మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు రావుల వెంకటేష్, తంగెళ్లపల్లి కృష్ణమూర్తి ఆధ్వర్యంలో భోజన విరామ సమయంలో ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కొరకు చేగుంట తాసిల్దార్ కి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా తపస్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చల్లా లక్ష్మణ్ ,మండల అధ్యక్షుడు రావుల వెంకటేష్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న డి ఏ లను విడుదల చేయాలని ,పిఆర్సి రిపోర్టు తెప్పించుకొని వెంటనే అమలు చేయాలని, సిపిఎస్ రద్దు చేసి ఓపిఎస్ అమలు చేయాలి అని, సమగ్ర శిక్ష అభియాన్ ఉద్యోగుల సమ్మె కాలపు ఒక నెల వేతనాన్ని వెంటనే విడుదల చేయాలని, పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని, మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు 0 1 0 పద్దు కింద వేతనాలు విడుదల చేయాలి అని,జీఓ 317 నష్టపోయిన బాధితులకు న్యాయం చేయాలని, గురుకుల, కేజీబీవీ ఉపాధ్యాయ సమస్యలు పరిష్కరించాలని, ప్రతి సంవత్సరం పదోన్నతులు చేపట్టాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తపస్ జిల్లా మహిళా ఉపాధ్యక్షురాలు బాలిశెట్టి రేఖ, కార్యవర్గ సభ్యులు పట్లూరి యాదగిరి, దేశపతి కృష్ణమూర్తి,సుమతి, , మండల ఉపాధ్యక్షులు మధునాల శ్రీనివాస్ మండల కోశాధికారి శ్రీనివాస్, కాంప్లెక్స్ కన్వీనర్ చరణ్ దాస్, కాంప్లెక్స్ కో కన్వీనర్ విజయలత మండల సభ్యులు బక్కప్ప, సరస్వతి, సంధ్యారాణి, సంగీత, మౌనిక,ప్రభాకర్ రెడ్డి శివకుమార్, ఉమాదేవి ఉపాధ్యాయులు రఘుపతి, రమాదేవి, శారద, రమ, ఉమామహేశ్వరి, కరుణ, సునీత, సునీత హెలెన్,వినోద, నరసింహ చారి, కిషన్, నాగరాజు,మౌనిక, సుమలత, ఊర్మిళ, సి అర్ పి రమేష్ తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు: కేక్ కట్ చేయించి శుభాకాంక్షలు తెలిపిన బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐలాపూర్ నర్సింగ్ రావు





**అమీన్‌పూర్, జూలై 04:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలు శనివారం ఆయన నివాసంలో అత్యంత వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఐలాపూర్ నర్సింగ్ రావు తన బృందంతో కలిసి హాజరయ్యారు.ఈ సందర్భంగా మాజీ చైర్మన్ పాండురంగారెడ్డి చేత నర్సింగ్ రావు ప్రత్యేకంగా కేక్ కట్ చేయించారు. అనంతరం ఆయనకు పుష్పగుచ్ఛాలు అందజేసి, శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఐలాపూర్ నర్సింగ్ రావు మాట్లాడుతూ… “అమీన్‌పూర్ అభివృద్ధిలో మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి గారు కీలక పాత్ర పోషించారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆయన చూపిన చొరవ అభినందనీయం. ఆయన మరిన్ని పుట్టినరోజులు జరుపుకుంటూ, ప్రజలకు ఇలాగే నిరంతరం సేవలందించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను,” అని పేర్కొన్నారు.అమీన్‌పూర్ ప్రాంత ప్రజలు మరియు పలువురు ప్రముఖులు కూడా ఈ వేడుకల్లో పాల్గొని మాజీ చైర్మన్‌కు తమ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ బిజిలి రాజు, కొల్లూరి గోపాల్, ఐలాపుర్ నర్సింగ్ రావు బృంద సభ్యులు మల్లేష్,జీవన్, పాండు , జైవర్ధన్ , దస్తగిరి ఆనంద్, మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా మాజీ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి జన్మదిన వేడుకలు.. వెల్లువెత్తిన అభిమానుల శుభాకాంక్షలు!



**అమీన్‌పూర్, జూలై 04:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్, ప్రజా నాయకులు తుమ్మల పాండురంగ రెడ్డి జన్మదిన వేడుకలు శనివారం అమీన్‌పూర్‌లో అత్యంత వైభవంగా జరిగాయి. వేలాది మంది అభిమానులు, కార్యకర్తల కోలాహలం మధ్య ఆయన తన పుట్టినరోజు వేడుకలను జరుపుకున్నారు.పాండురంగ రెడ్డి గారి నివాసం వద్దకు తరలివచ్చిన అభిమానులు, టి.పి.ఆర్ యువసేన సభ్యులు, స్థానిక యువకులు ఆయనకు ఘనంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయనకు కేక్ తినిపించి, శాలువాలతో సత్కరించారు.ఈ సందర్భంగా టి.పి.ఆర్ యువసేన సభ్యులు మరియు బి.ఆర్.ఎస్ నాయకులు మాట్లాడుతూ.. “అమీన్‌పూర్ అభివృద్ధిలో పాండురంగ రెడ్డి గారు తనదైన ముద్ర వేశారు.





నిత్యం పేదల మధ్య ఉంటూ, వారి సమస్యల పరిష్కారమే లక్ష్యంగా పనిచేసే మనసున్న మహారాజు మా పాండురంగారెడ్డి అన్న. నిస్వార్థంగా ప్రజాసేవ చేస్తున్న ఆయన నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, మరిన్ని ఉన్నత పదవులను అధిరోహిస్తూ ఇలాంటి పుట్టినరోజు వేడుకలు మరెన్నో జరుపుకోవాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం” అని తెలిపారు.వేలాది మంది అభిమానుల మధ్య జరిగిన ఈ వేడుకలు స్థానికంగా చర్చనీయాంశంగా మారాయి. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు, కృష్ణ, బిజిలి రాజు, మాది కోఆప్షన్ నెంబర్ యూనుస్, బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఉపేందర్ రెడ్డి, కొల్లూరు గోపాల్, కొల్లూరు యాదగిరి, తుమ్మల ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి,తుమ్మల ప్రతాప్ రెడ్డి, జగదీష్, మహిపాల్ రెడ్డి, ఆంజనేయులు, కొండకళ శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి,మహేందర్ రెడ్డి, నల మధుసూదన్ రెడ్డి, యాదగిరి, యువ నాయకులు తుమ్మల రుశ్వంత్ రెడ్డి, బోయిని సందీప్, టి పి ఆర్ యువసేన సభ్యులు ప్రసాద్, అనిల్,నరేష్,బన్నీ, చింటూ, రఘువీర్, హేమంత్, నాగరాజు, నరేందర్, ప్రజాప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసిన చందాయిపేట మాజీ సర్పంచ్



**చేగుంట జూలై 4 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండలం,పెద్దశివనూర్ గ్రామంలో ఇటీవల ఎర్ర నరసింహులు మరణించిన విషయం తెలుసుకుని వారి కుటుంబాన్ని పరామర్శించి ఎర్ర నరసింహులు దశదినకర్మకు చందాయిపేట గ్రామమాజీ సర్పంచ్ బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ 50 కేజీల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలోమార్కెట్ కమిటీ డైరెక్టర్ అన్నం ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు వడియారం ఎల్లం ఎర్ర బాలు తలారి స్వామి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నారాయణ రెడ్డి సతీమణి అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి



**చేగుంట, జూలై 04 మెదక్ టుడే న్యూస్**
చేగుంట మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు నారాయణ రెడ్డి సతీమణి శ్రీమతి మంజుల అకాల మరణం చెందడం అత్యంత బాధాకరమని దుబ్బాక శాసనసభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. కొంతకాలంగా తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీమతి మంజుల హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స



పొందుతూ శుక్రవారం రాత్రి కన్నుమూశారు. శనివారం మండల పరిధిలోని ఇబ్రహీంపూర్‌లో నిర్వహించిన ఆమె అంత్యక్రియల్లో ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి స్వయంగా పాల్గొని, మంజుల భౌతికకాయానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం తీవ్ర శోకసంద్రంలో ఉన్న నారాయణ రెడ్డిని, వారి కుటుంబ సభ్యులను ఓదార్చి పరామర్శించారు. ఈ కష్టసమయంలో కుటుంబానికి దేవుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని కోరుతూ తన ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# హరీష్ రావు, మహిపాల్ రెడ్డిలను కలిసిన తుమ్మల పాండురంగారెడ్డి

**అమీన్‌పూర్, జూలై 04: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి** అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ చైర్మన్ తుమ్మల





పాండురంగారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, శనివారం ఆయన మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే తన్నీరు హరీష్ రావు మరియు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా హరీష్ రావు, మహిపాల్ రెడ్డి పాండురంగారెడ్డిని శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. పాండురంగారెడ్డి ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో నిండు నూరేళ్లు వర్ధిల్లాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు దశరథ్ రెడ్డి, కొల్లూరి చంద్రకళ గోపాల్, ఐలాపూర్ నర్సింగ్ రావు తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

# తుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి జన్మదిన వేడుకలు

**- ఘనంగా పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన తుమ్మల సోదరులు**

**- ఆయురారోగ్యాలతో ప్రజాసేవలో ముందడుగు వేయాలని ఆకాంక్ష**

**అమీన్‌పూర్, జూలై: 04(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆయనకు శుభాకాంక్షలు వెల్లువెత్తాయి. ఈ సందర్భంగా తుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పాండురంగ రెడ్డికి పూలమాల వేసి, శాలువాతో ఘనంగా సత్కరించి తమ అభిమానాన్ని చాటుకున్నారు.ప్రజాసేవలో మరిన్ని విజయాలు సాధించాలి: వెంకటేశ్వర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిఈ సందర్భంగా తుమ్మల వెంకటేశ్వర్ రెడ్డి, తుమ్మల చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ… అమీన్‌పూర్ మున్సిపాలిటీ అభివృద్ధిలో చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి పోషిస్తున్న పాత్ర అభినందనీయమని



కొనియాడారు. నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ,



నియోజకవర్గ సంక్షేమమే ధ్యేయంగా ఆయన ముందుకు సాగుతున్నారని పేర్కొన్నారు.మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగ రెడ్డి గారు నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, అష్టైశ్వర్యాలతో వర్ధిల్లాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నాం. భవిష్యత్తులో వారు మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించి, ప్రజలకు మరింత సేవ చేయాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నాం.ఈ వేడుకల్లో పలువురు స్థానిక నాయకులు, ఉపేందర్ రెడ్డి, కొల్లూరి యాదగిరి, శీను,కార్యకర్తలు, అభిమానులు పాల్గొని చైర్మన్‌కు పెద్ద ఎత్తున జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

# మంజీరా నదిపై రూ.22.50 కోట్లతో హెచ్ఎల్బీ వంతెన నిర్మాణానికి ఆమోదం




**మెదక్,జూలై,4,(మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి):పి. దుర్గేష్ గౌడ్.**
మెదక్ నియోజకవర్గంలోని ధర్మారెడ్డి--ముద్దాపూర్ మార్గంలో వెంకంపల్లి మీదుగా పాపన్నపేట వైపు మంజీరా నదిపై హై లెవల్ బ్రిడ్జి ( హెచ్ఎల్బి)తో పాటు అప్రోచ్ రోడ్డు నిర్మాణానికి రూ.22.50 కోట్ల నిధులు మంజూరైనట్లు వెల్లడైంది.ఈ వంతెన నిర్మాణంతో పాపన్నపేట మండలం, ముద్దాపూర్ గ్రామంతో పాటు చుట్టుపక్కల పది గ్రామాల ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం కానున్నాయి. ముఖ్యంగా వర్షాకాలంలో మంజీరా నదికి వరదలు వచ్చిన సమయంలో ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులకు శాశ్వత పరిష్కారం లభించనుంది.ఈ సందర్భంగా మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ మాట్లాడుతూ, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించడం ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. రైతులు, విద్యార్థులు, ఉద్యోగులు, అత్యవసర వైద్య సేవలు పొందే వారికి ఈ వంతెన ఎంతోఉపయోగపడుతుందని పేర్కొన్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా మెదక్ నియోజకవర్గ అభివృద్ధికి మరో ముందడుగు పడుతుందని అన్నారు.నిధుల మంజూరుపై పాపన్నపేట మండలం, ముద్దాపూర్ గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న వంతెన నిర్మాణానికి ఆమోదం లభించడం పట్ల గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేస్తూ, త్వరితగతిన పనులు ప్రారంభించి పూర్తి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు.ఇది పత్రికల్లో ప్రచురించే వార్తా శైలికి అనుగుణంగా ఉంటుంది.

# శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి భూమి పూజ.





**మెదక్ జిల్లా, జూలై 4 (మెదక్ టుడే న్యూస్ ప్రతినిధి: పి. దుర్గేష్ గౌడ్):**
పాపన్నపేట మండలంలోని నా మా పురం గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి శనివారం భక్తిశ్రద్ధల నడుమ భూమి పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. గ్రామ ప్రజల ఎన్నో ఏళ్ల ఆకాంక్ష అయిన శ్రీ ఆంజనేయ స్వామి ఆలయ నిర్మాణానికి నాంది పలుకుతూ వేద మంత్రోచ్చారణల మధ్య ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీమతి సబితా--దశరథం దంపతులు, ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, యువకులు, మహిళలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం ఎలాంటి ఆటంకాలు లేకుండా త్వరగా పూర్తై, గ్రామ ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా నిలవాలని శ్రీ సీతారామచంద్ర స్వామి, శ్రీ ఆంజనేయ స్వామి వారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేశారు.గ్రామ పెద్దలు మాట్లాడుతూ, ఆలయ నిర్మాణం పూర్తయిన అనంతరం నిత్య పూజలు, ధార్మిక కార్యక్రమాలు, పండుగలను వైభవంగా నిర్వహించేలా గ్రామస్థులంతా కలిసి కృషి చేస్తామని తెలిపారు. గ్రామాభివృద్ధితో పాటు ఆధ్యాత్మిక అభివృద్ధికి కూడా ఈ ఆలయం దోహదపడుతుందని వారు పేర్కొన్నారు.ఈ సందర్భంగా గ్రామంలో భక్తిమయ వాతావరణం నెలకొంది. జై శ్రీరామ్ నినాదాలతో గ్రామమంతా మార్మోగగా, భక్తులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. గ్రామ ప్రజలు స్వచ్ఛందంగా సహకరిస్తూ ఆలయ నిర్మాణాన్ని విజయవంతం చేయాలని సంకల్పించారు.కార్యక్రమం అనంతరం పాల్గొన్న భక్తులకు ప్రసాదాలను పంపిణీ చేశారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయడంతో ఆ ప్రాంతం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది.

# మేడిగడ్డ బ్యారేజికి పోటెత్తుతున్న వరద.. ప్రస్తుతం ఇన్‌ఫ్లో 62,700 క్యూసెక్కులు..!



**జయశంకర్ భూపాలపల్లి జిల్లా** మహాదేవపూర్ మండలంలోని అంబటిపల్లి గ్రామంలో ఉన్న మేడిగడ్డ బ్యారేజ్‌కి వరద ప్రవాహం పోటెత్తుతుంది. శనివారం కురిసిన వర్షం కారణంగా బ్యారేజీకి వరద నీరు భారీగా చేరుతోంది. ప్రస్తుతం బ్యారేజ్ వద్ద ఇన్‌ఫ్లో 62,700 క్యూసెక్కులుగా నమోదైంది. పైనుంచి భారీగా వరద నీరు వస్తున్నందున అంతే మొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు.కాళేశ్వరం ప్రాజెక్టులో కీలకమైన మేడిగడ్డ బ్యారేజీకి వరద పోటెత్తుతున్నందున అధికారులు అప్రమత్తమయ్యారు. ఇన్‌ఫ్లో 62,700 క్యూసెక్కులు కాగా.. అంతేమొత్తంలో నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. 85 గేట్లు ఎత్తి 62,700 క్యూసెక్కులను అధికారులు దిగువకు పంపిస్తున్నారు.

# అమీన్‌పూర్, బీరంగూడ అభివృద్ధికి ముమ్మర ప్రయత్నాలు

**- జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేసిన కాంగ్రెస్ నాయకులు**





**అమీన్‌పూర్, జూలై 04:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ మరియు బీరంగూడ డివిజన్లలో పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కోరుతూ అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి జోనల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు.

**మంత్రి వివేక్ చొరవతో..**
ఇటీవల పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కాటా శ్రీనివాస్ గౌడ్ సూచన మేరకు, రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామిని శశిధర్ రెడ్డి కలిసి, తమ ప్రాంతంలో నెలకొన్న సమస్యలను వివరించారు. ప్రజల కష్టాలను సానుకూలంగా స్వీకరించిన మంత్రి, వెంటనే స్పందించి సంబంధిత అధికారులతో సమన్వయం చేసుకుని సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. మంత్రి సూచన మేరకు శశిధర్ రెడ్డి ఈ వినతిపత్రాన్ని జోనల్ కమిషనర్‌కు సమర్పించారు.

**22 ప్రధాన పనుల గుర్తింపు**
ఈ వినతిపత్రంలో ప్రధానంగా నవ్యనగర్, నర్రెగూడెం, వాణినగర్, సుల్తాన్‌పూర్, కిష్టారెడ్డిపేట, నారాయణరెడ్డి కాలనీ, సాయి కాలనీ, జయలక్ష్మీనగర్ తదితర ప్రాంతాలకు చెందిన 22 అభివృద్ధి పనులను ప్రస్తావించారు. వీటిలో సీసీ రోడ్ల నిర్మాణం, డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, తాగునీటి సమస్యల పరిష్కారం వంటి మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారించారు.

**సమస్యలు తీరే వరకు పోరాటం: శశిధర్ రెడ్డి**
ఈ సందర్భంగా శశిధర్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రజల సమస్యల పరిష్కారం కోసం మంత్రి డాక్టర్ జి. వివేక్ వెంకటస్వామి పూర్తి సహకారం అందిస్తున్నారని తెలిపారు. అధికారులు క్షేత్రస్థాయిలో పనులు ప్రారంభించే వరకు నిరంతరం ఒత్తిడి తీసుకువస్తామని, కాలనీవాసులకు మెరుగైన వసతులు కల్పించడమే తమ లక్ష్యమని స్పష్టం చేశారు.

**అధికారుల సానుకూల స్పందన**
జోనల్ కమిషనర్ వినతిపత్రాన్ని స్వీకరించి, సంబంధిత ఇంజినీరింగ్ అధికారులతో తక్షణమే అంచనాలు సిద్ధం చేయిస్తామని, ప్రాధాన్యత క్రమంలో పనులను చేపడతామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, మన్నె రవీందర్, రమేష్ యాదవ్, ఈశ్వర్ రెడ్డి, మహేష్ గౌడ్, సురేష్ నాయక్ కాంగ్రెస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.

# బీరంగూడ లో ఆక్రమణలపై 'బుల్డోజర్' దాడులు.. రోడ్డు ఆక్రమిస్తే కఠిన చర్యలు తప్పవు: ఏసీపీ ప్రసాద్



**అమీన్‌పూర్, జూలై 04: (మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
అమీన్‌పూర్ జిహెచ్ఎంసి పరిధిలోని అక్రమ ఆక్రమణలపై టౌన్ ప్లానింగ్ అధికారులు కొరడా ఝులిపించారు. బీరంగూడ మార్కెట్ నుండి కిష్టారెడ్డిపేట వరకు ప్రధాన రహదారిపై ఉన్న ఆక్రమణలను ఏసీపీ ప్రసాద్ పర్యవేక్షణలో పోలీస్ బందోబస్తుతో జేసీబీల సహాయంతో నేలమట్టం చేశారు. ఆపరేషన్ ముగిసే వరకు ఏసీపీ స్వయంగా అక్కడే ఉండి కూల్చివేతలను పర్యవేక్షించడం గమనార్హం.ఈ సందర్భంగా ఏసీపీ ప్రసాద్ మాట్లాడుతూ ఆక్రమణదారులకు గట్టి హెచ్చరిక జారీ చేశారు. "ప్రజల సౌకర్యార్థం నిర్మించిన రోడ్లను తమ సొంత ఆస్తిగా భావించి, ఇరువైపులా షెడ్లు వేయడం, బోర్డులు పెట్టడం ఇకపై సాగదు. ఇప్పటికైనా వ్యాపారులు, స్థానికులు రోడ్లను ఆక్రమించడం ఆపాలి. మరోసారి ఇక్కడ ఆక్రమణలు కనిపిస్తే, కేవలం కూల్చివేతలతోనే సరిపెట్టము.. వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేసి జైలుకు పంపుతాం. రోడ్డుపై ఎలాంటి ఆక్రమణలను ఉపేక్షించేది లేదు" అని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ సిబ్బంది, మరియు స్థానిక పోలీసులు భారీగా పాల్గొన్నారు.




# కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళిక: ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

**- బీరంగూడలో పర్యటించిన ఎమ్మెల్యే 4700 గజాల్లో నూతన పార్కు ఏర్పాటుకు హామీ**

**అమీన్‌పూర్, జూలై 04:(మెదక్ టుడే) న్యూస్ ప్రతినిధి**
పటాన్‌చెరు నియోజకవర్గంలోని కాలనీల అభివృద్ధికి సమగ్ర ప్రణాళికలతో ముందుకు వెళ్తున్నామని, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రాధాన్యత క్రమంలో పరిష్కరిస్తామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి స్పష్టం చేశారు. శనివారం ఆయన అమీన్‌పూర్ సర్కిల్ పరిధిలోని బీరంగూడ డివిజన్, సిద్ధార్థ కాలనీ మరియు ప్రణీత్ కౌంటీ మిత్ర విహార్ కాలనీలలో పర్యటించారు.సమస్యల పరిష్కారమే లక్ష్యం..ప్రతి రోజు ఉదయం క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ, అధికారులతో కలిసి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకోవడమే తన పని తీరు అని ఎమ్మెల్యే తెలిపారు. స్థానికుల సమస్యలను ప్రత్యక్షంగా పరిశీలించి, వాటి శాశ్వత పరిష్కారానికి అవసరమైన నిధులను వెంటనే విడుదల చేస్తున్నట్లు చెప్పారు.నెలకొల్పనున్న అధునాతన పార్కు..ఈ సందర్భంగా కాలనీ వాసులతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ, గ్రీన్ మెడోస్ మరియు మిత్ర విహార్ కాలనీల మధ్య గల 4745 గజాల స్థలంలో అధునాతన సౌకర్యాలతో కూడిన నూతన పార్కును ఏర్పాటు చేయనున్నట్లు ప్రకటించారు. అదేవిధంగా, కాలనీల్లో ఓపెన్ జిమ్, సిసి రోడ్లు మరియు అంతర్గత మురుగునీటి కాలువల నిర్మాణం కోసం ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగస్వాములు కావాలి..అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ముఖ్యంగా ఎస్ఐఆర్ ప్రక్రియలో ప్రతి ఓటరూ పాల్గొని, స్థానికంగానే తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని ఎమ్మెల్యే ప్రజలకు విజ్ఞప్తి చేశారు.ఎమ్మెల్యే పర్యటనపై కాలనీ వాసులు హర్షం వ్యక్తం చేశారు. సమస్యల పరిష్కారానికి ఆయన కనబరుస్తున్న చొరవను కొనియాడారు.ఈ కార్యక్రమంలో అమీన్‌పూర్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ ప్రదీప్ కుమార్, మాజీ ఎంపీపీ దేవానంద్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నరసింహా గౌడ్, మాజీ వైస్ ఎంపీపీ సత్యనారాయణ, డిఈ వెంకటరమణ, విద్యుత్ శాఖ ఏడిఈ సంజయ్, పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు, సీనియర్ నాయకులు కృష్ణ, మల్లేష్,గోపాల్, జగదీష్, తులసి రెడ్డి, శ్రీకాంత్, కాలనీ ప్రెసిడెంట్స్ రఘుపతి రెడ్డి, సంజీవ్ రెడ్డి,కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.





# భద్రతా నిబంధనల్లో రాజీపడొద్దు : భూగర్భ గనుల జీఎం కె.యాదయ్య



**రుద్రంపూర్, జూలై 04 :** కొత్తగూడెం ఏరియాలోని పీవీకే నెం.5 ఇంక్లైన్ భూగర్భ గనిని సింగరేణి భూగర్భ గనుల జనరల్ మేనేజర్ కె. యాదయ్య శనివారం సందర్శించారు. గనిలో జరుగుతున్న ఉత్పత్తి, ఉత్పాదకత, భద్రతా ప్రమాణాలు, నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాల సాధనపై సమగ్ర తనిఖీ నిర్వహించారు. తనిఖీ సందర్భంగా గనిలోని వివిధ పని స్థలాలను పరిశీలించిన జీఎం, భద్రతా నిబంధనలను ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీపడకుండా కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యాలను నాణ్యతతో, సమయ పాలనతో పూర్తి చేయడంతో పాటు ఉత్పాదకతను మరింత పెంచేందుకు అన్ని విభాగాలు సమన్వయంతో పని చేయాలని సూచించారు. కార్మికుల భద్రతకు అత్యున్నత ప్రాధాన్యత ఇవ్వాలని, సురక్షితమైన పని వాతావరణాన్ని కల్పించడం ప్రతి అధికారి బాధ్యత అని స్పష్టం చేశారు.అనంతరం గని నిర్వహణ, భద్రతా ఏర్పాట్లు, యంత్రాల పనితీరు, ఉత్పత్తి పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించిన ఆయన, పనుల్లో నాణ్యత, ఎఇంజినీర్ వి.రామకృష్ణ, పీవీకే నెం.5 ఇంక్లైన్ ఏజెంట్ రామ్ భరోస్ మెహతో, గ్రూప్ ఇంజినీర్ గోదావరి శ్రీనివాసరావు, మేనేజర్ పి.రవికిరణ్, సేఫ్టీ ఆఫీసర్ అనిల్ సాగర్, పిట్ ఇంజినీర్ శ్రీనివాస్, ఇంజినీర్ (ఈఎం) బి.శివరామ్ పాల్గొన్నారు.

# భూ భారతి పోర్టల్‌లోకి చొరబడిన దొంగలు - రాత్రికి రాత్రే రూ.కోట్ల విలువైన భూముల మార్పిడి

**హైదరాబాద్** :ధరణి/ భూభారతిలోని సాంకేతిక లోపాలను ఆసరాగా చేసుకుని అక్రమార్కులు ఏకంగా పోర్టల్?లోకి చొరబడ్డారు. గుట్టుగా భూముల హక్కులను మార్చేశారు. అసైన్డ్, ప్రభుత్వ భూముల్లోనూ రిజిస్ట్రేషన్లు చేశారు. ప్రభుత్వానికి అందిన ఫోరెన్సిక్ నివేదికలో కీలక అంశాలు ఉన్నాయి. అక్రమాలను తీవ్రంగా పరిణించిన ప్రభుత్వం, చర్యల కోసం ఇప్పటికే ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది.ఓ వ్యక్తి పేరుపైకి రాత్రికి రాత్రే రూ.కోట్ల విలువైన భూములు : హైదరాబాద్ మహానగరాన్ని ఆనుకుని ఉన్న ఓ జిల్లాలో ఓ వ్యక్తి పేరుపైకి రాత్రికి రాత్రే రూ.కోట్ల విలువైన కొన్ని ఎకరాల భూముల మార్పిడి జరిగింది. మరో జిల్లాలో రైతులు ప్రభుత్వానికి చెల్లించిన రిజిస్ట్రేషన్ల ఛార్జీ మొత్తాన్ని మధ్యలోనే కాజేశారు. ఇలాంటి అక్రమాలు సాగుభూముల పోర్టల్‌లో భారీగానే చోటు చేసుకున్నట్లు ప్రభుత్వం గుర్తించింది. ఈ ఏడాది జనవరిలో భువనగిరిలో అక్రమాలు వెలుగు చూడటంతో ప్రభుత్వం సమగ్ర విచారణకు ఆదేశించింది.రెవెన్యూ, సైబర్ క్రైమ్స్, రిజిస్ట్రేషన్లు, ఎన్‌ఐసీ, సైబర్ సెక్యూరిటీ తదితర రంగాల నిపుణులు రంగంలోకి దిగారు.




లోతైన విచారణ తర్వాత సర్కారుకు నివేదిక అందజేశారు. అక్రమాలకు పాల్పడ్డ బాధ్యులపై ఎలా చర్యలు తీసుకోవాలో సిఫార్సు చేయడానికి జిల్లాల కలెక్టర్లు, ఐటీ కమ్యూనికేషన్స్, ఎన్‌ఐసీ, సైబర్ క్రైమ్ నిపుణులతో ప్రభుత్వం ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేసింది.ప్రభుత్వానికి చెల్లించిన రిజిస్ట్రేషన్ల ఛార్జీలు స్వాహా : విలువైన భూములే లక్ష్యంగా పోర్టల్‌లో అక్రమాలకు తెగబడ్డట్టు తెలుస్తోంది. ఆధారాలేవీ వెబ్‌సైట్‌లో చేర్చకుండానే కొన్ని భూముల యాజమాన్య హక్కులు మారినట్లు గుర్తించారు. ప్రభుత్వ భూములకు సైతం రిజిస్ట్రేషన్లు పూర్తి చేశారు. వివాదాల్లో ఉన్న భూములకూ యాజమాన్య హక్కులు సృష్టించారు. సర్వే నంబర్లు లేని భూములకు కొత్తవి సృష్టించడం వంటి అక్రమాలకు పాల్పడినట్లు తెలుస్తోంది. అధికారికంగా దస్త్రాల బట్వాడా లేకుండానే పలు కంప్యూటర్లను వినియోగించినట్లు అనంతరం డిజిటల్ ఫుట్‌ప్రింట్స్‌ను గుర్తించకుండా అక్రమార్కులు జాగ్రత్త పడ్డట్లు భావిస్తున్నారు.పలు మాడ్యూళ్లను వినియోగించి ఇలా హక్కుల మార్పిడి చేసినట్లు ఫోరెన్సిక్ విచారణలో నిపుణుల దృష్టికి వచ్చినట్లు తెలిసింది. ఎవరు ఈ అక్రమాలకు పాల్పడ్డారనేది గుర్తించి, ఎలాంటి చర్యలు చేపట్టాలనేది ప్రత్యేక బృందం ప్రభుత్వానికి నివేదించనుంది. అక్రమార్కులు వినియోగించిన టెక్నాలజీ, అక్రమాల బాధ్యులు, సహకరించింది ఎవరో కూడా గుర్తించనున్నారు.ధరణి, భూ భారతిలోని సాంకేతిక లోపాలతో అక్రమాలు : ధరణి పోర్టల్ రూపకల్పన, నిర్వహణను 2020లో ఓ ప్రైవేటు సంస్థ చేపట్టింది. ఆ ఏడాది నవంబర్ రెండో తేదీ నుంచి రిజిస్ట్రేషన్లు-మ్యుటేషన్లు ప్రారంభమయ్యాయి. మీసేవా కేంద్రాల ద్వారా పోర్టల్‌లోని మాడ్యూళ్ల ప్రకారం దరఖాస్తు చేసుకుంటే ఆ మేరకు సేవలు అందేలా డిజైన్ చేశారు. పోర్టల్‌లో తలెత్తిన సమస్యలను పరిష్కరించేందుకు అప్పటి ప్రభుత్వం 2021 నుంచి దశల వారీగా 33 మాడ్యూళ్లను అందుబాటులోకి తీసుకొచ్చింది. అయితే వాటిని ఆసరాగా తీసుకుని కొందరు పోర్టల్‌లోకి చొరబడినట్లు అనుమానిస్తున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ధరణి పోర్టల్‌ను భూభారతిగా మార్చింది. కేంద్ర ప్రభుత్వ సంస్థ నేషనల్ ఇన్ఫర్మేటిక్ సెంటర్-చీ×జ భూభారతిని నిర్వహిస్తున్నా, ధరణి నాటి సాంకేతికతే ఉండిపోయింది.

# వరంగల్ భద్రకాళీ ఆలయం వద్ద ఉద్రిక్తత.. బీజేపీ నేతలను అడ్డుకున్న పోలీసులు



**వరంగల్ జిల్లా, జులై 4 :** వరంగల్ నగరంలోని ప్రముఖ భద్రకాళీ ఆలయం వద్ద (శనివారం) ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. బీఆర్ఎస్, కాంగ్రెస్ నేతలు తడిబట్టలతో ఆలయంలో స్నానాలు చేయడం వల్ల ఆలయం అపవిత్రమైందని ఆరోపిస్తూ, ఆలయ సంప్రోక్షణ నిర్వహించేందు కు బీజేపీ నేతలు, కార్యకర్తలు ఆలయానికి చేరుకున్నారు. అయితే, పరిస్థితులు ఉద్రిక్తంగా మారే అవకాశం ఉందని భావించిన పోలీసులు బీజేపీ నాయకులను ఆలయ ప్రాంగణంలోకి అనుమతించలేదు. దీంతో బీజేపీ కార్యకర్తలు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటుచేసుకోవడంతో ఆలయం పరిసరాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొంది.ఆలయ పవిత్రతకు భంగం కలిగిందని పేర్కొంటూ సంప్రోక్షణ నిర్వహించాలని బీజేపీ నేతలు డిమాండ్ చేశారు. మరోవైపు, శాంతి భద్రతల దృష్ట్యా ముందస్తు చర్యగా వారిని అడ్డుకున్నట్లు పోలీసులు తెలిపారు. భద్రకాళీ ఆలయం వద్ద జరిగిన ఈ పరిణామంతో రాజకీయ వర్గాల్లో చర్చ మొదలైంది. ఆలయ పరిసర ప్రాంతాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేసి పరిస్థితిని అదుపులో ఉంచేందుకు చర్యలు చేపట్టారు.

# హైదరాబాద్‌లో భారీగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు స్వాధీనం.. ఆరుగురి అరెస్ట్




**హైదరాబాద్:** క్షణాల్లో కండరాలు పెంచుకోవాలనే యువత ఆకాంక్షను ఆసరాగా చేసుకుని అక్రమంగా స్టెరాయిడ్స్ ఇంజెక్షన్లు విక్రయిస్తున్న ముఠాను హైదరాబాద్ టాస్క్‌ఫోర్స్, ముషీరాబాద్ పోలీసులు పట్టుకున్నారు. ఈ కేసులో మొత్తం ఆరుగురు నిందితులను అరెస్ట్ చేశారు. వారి వద్ద నుంచి సుమారు రూ.6.50 లక్షల విలువైన 770కి పైగా స్టెరాయిడ్స్ వయల్స్, యాంపూల్స్, ఇంజెక్షన్లతో పాటు మొబైల్ ఫోన్లను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. టాస్క్‌ఫోర్స్ డీసీపీ వైభవ్ గైక్వాడ్ తెలిపిన వివరాల ప్రకారం.. 'డాక్టర్ల ప్రిస్క్రిప్షన్ లేకుండానే జిమ్ ట్రైనర్లు స్టెరాయిడ్స్‌ను ఆన్‌లైన్ ద్వారా తెప్పించి యువతకు విక్రయిస్తున్నట్లు విచారణలో తేలింది. ఆన్‌లైన్ జిమ్ ట్రైనర్ బట్టే శివ, మహమ్మద్ ఫుర్ఖానుద్దీన్ ఫైసల్‌తో పాటు మరో నలుగురు సబ్-సెల్లర్లను పోలీసులు అరెస్ట్ చేశారు. నిందితులు ఉత్తరప్రదేశ్‌కు చెందిన 'మెడ్‌హౌస్ ఫార్మా', పంజాబ్‌కు చెందిన 'షిప్ రాకెట్' వంటి ఆన్‌లైన్ వేదికల ద్వారా స్టెరాయిడ్స్ కొనుగోలు చేసి, కొరియర్ సేవల ద్వారా హైదరాబాద్‌కు తెప్పించి విక్రయిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. ఈ కేసులో ఉత్తరప్రదేశ్‌కు చెందిన ముదిద్ చౌహాన్, పంజాబ్‌కు చెందిన రాజన్ ప్రీత్ సింగ్ పరారీలో ఉన్నారని' తెలిపారు.ముషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నిందితులపై రెండు వేర్వేరు కేసులు నమోదు చేసినట్లు పోలీసులు వెల్లడించారు. అలాగే కొంతమంది యువకులు కృత్రిమ మేధస్సు (ూ×) సాయంతో నకిలీ వైద్యుల ప్రిస్క్రిప్షన్లు రూపొందించి మెడికల్ షాపుల నుంచి కూడా స్టెరాయిడ్స్ కొనుగోలు చేస్తున్నట్లు విచారణలో బయటపడిందని తెలిపారు. జిమ్ యజమానులు, ట్రైనర్లు, సభ్యుల కార్యకలాపాలపై నిరంతరం నిఘా ఉంచుతామని, నగరంలోని జిమ్‌లలో ఇకపై ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తామని హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని డీసీపీ వైభవ్ గైక్వాడ్ స్పష్టం చేశారు.

# ఐటీ కారిడార్స్‌లో కొత్త ట్రెండ్ - మాఫియా నైట్స్ గేమ్‌తో కేఫ్‌లు ఫుల్

హైదరాబాద్: మహానగరాల్లోని ఉద్యోగులు తమ ఒత్తిడి నుంచి బయటపడటానికి జిమ్?, యోగాలు మాత్రమే కాకుండా వినోదంపైనా దృష్టి సారిస్తున్నారు. ఎప్పటికప్పుడు సరికొత్త ట్రెండ్స్‌ను సృష్టిస్తూ, ఐదు రోజులు పడిన శ్రమను వీకెండ్‌లో మర్చిపోయేలా వినూత్న రీతిలో ఎంజాయ్ చేస్తున్నారు. రొటీన్‌గా పార్టీలు, పబ్‌లు, సినిమాలు, లాంగ్ రైడింగ్?లను మాత్రమే ఎంచుకోవడం లేదు. మెదడును మరింత ఉత్తేజపరిచే మైండ్ గేమ్స్ వైపు సిటీ ఆసక్తి కనబరుస్తున్నారు. హైదరాబాద్‌లోని ఐటీ కారిడార్‌లో ఇటీవల ఈ తరహా మరో కొత్త గేమ్ హవా నడుస్తోంది.పలు పాత్రలను ఎంచుకొని : మైండ్‌స్పేస్ పరసరాల్లోని ప్రముఖ కేఫ్‌లు, సోషల్ లాంజ్‌ల్లో మాఫియా నైట్ అనే కొత్త ఈవెంట్‌లో యువత జోరుగా పాల్గొంటోంది. ఈ గేమ్‌ను ఆడేందుకు కొందరు అపరిచిత వ్యక్తులు ఓ ప్రదేశంలో కలుసుకుంటారు. ఇందులో భాగంగా మాఫియా, డాక్టర్లు, పోలీసులు, నగరంలోని స్థానిక వ్యక్తులుగా రహస్య పాత్రలను ఎంచుకుంటారు. వాటికి అనుగుణంగా నటన, వ్యూహాత్మక ఆలోచనలు, సమయస్ఫూర్తిని ప్రదర్శిస్తారు. ఈ క్రమంలో ఎవరు నిజాయతీగా వారి పాత్రను పోషిస్తున్నారో కనిపెట్టడానికి ప్రయత్నిస్తారు. ఈ సమయంలో



పరస్పరం వాదించుకుంటారు. సరదాగా నిందలు వేసుకుంటారు. ప్రస్తుతం ఈ వినోదానికి యువత బాగా ఆకర్షితమవుతోంది. కొత్త స్నేహితుల పరిచయానికి వేదికగా : ఈ మాఫియా నైట్ గేమ్ ఆడాలంటే కనిష్ఠంగా 7గురు కావాల్సి ఉంటుంది. గరిష్ఠంగా 24 మందితో ఆడొచ్చు. గేమ్ సభ్యుల్లో కచ్చితంగా ఒక డిటెక్టివ్, డాక్టర్, వ్యాఖ్యాత (నరేటర్)గా వ్యవహరిస్తారు. మిగిలిన వారిలో కొందరు మాఫియా గ్యాంగ్‌లా, మరి కొంతమంది నగర ప్రజల పాత్రలు పోషిస్తారు. ఇలా ఒకే రకమైన ఉద్యోగం చేసేవారు ఓ చోట కలిసి, కేవలం నైపుణ్యాలను మెరుగుపరు చుకోవడం కోసమే కాకుండా, కొత్త స్నేహాలు చిగురించడానికి ఇదో చక్కని వేదికగా నిలుస్తోంది. మాఫియా గేమ్ ఆడేదెలా : గేమ్ స్టార్ట్ చేయడానికి ముందే ఉన్నవారిలో ఒకరిని వ్యాఖ్యాతగా ఎన్నుకుం టారు. మిగిలిన ఆటగాళ్లకు కార్డు లేదా చీటీ రూపంలో వారి పాత్రలను సీక్రెట్?గా కేటాయి స్తారు.మాఫియా - ఈ పాత్ర వహించేవారు రహస్యంగా నగరవాసులను ఒక్కొక్కరిగా గేమ్? నుంచి ఎలిమినేట్ చేస్తారు.నగర ప్రజలు - తమ మధ్య దాగున్న మాఫియా కిల్లర్స్ ఎవరో కనిపెట్టడమే వీరి లక్ష్యం.పోలీసులు లేదా డిటెక్టివ్?లు - వీరు మాఫియాగా భావించిన వ్యక్తి అవునో కాదో నిర్ధారించుకునేందుకు వ్యాఖ్యాతను సైగలతో అడిగి తెలుసుకుంటారు. డాక్టర్లు - మాఫియా దాడి నుంచి ఇతరులను కాపాడటం వీరి బాధ్యత.ఆట సాగే విధానంలో రెండు దశలుంటాయిరాత్రి దశ : అందరినీ కళ్లు మూసుకొమ్మంటూ వ్యాఖ్యాత ఆదేశిస్తారు. మాఫియా కళ్లు తెరిచి ఒకరిని చంపుతుంది. అనంతరం డాక్టర్? కూడా కళ్లు తెరిచి ఒకరిని కాపాడతారు. చివరిగా డిటెక్టివ్? ఒకరిని తనిఖీ చేస్తారు.పగటి దశ : అందరూ కళ్లు తెరిచే ఆడతారు. రాత్రి చనిపోయిందెవరో వ్యాఖ్యాత ప్రకటిస్తారు. గేమ్‌లో ఉండే అందరూ తమలో మాఫియా ఎవరై ఉంటారోనని చర్చించుకుంటారు. అనంతరం ఓటింగ్ ద్వారా ఒకరిని ఎన్నుకొని గేమ్ నుంచి ఎలిమినేట్ చేస్తారు. చివరిగా సభ్యులందరిలో మాఫియాను కనిపెట్టి ఎలిమినేట్ చేస్తే నగరవాసులు విజయం సాధిస్తారు. ఒకవేళ మాఫియా వ్యక్తులు నగరవాసులతో సమానమైతే మాఫియానే గెలిచినట్లు పరిగణిస్తారు.దేశంలోని ప్రధాన నగరాల్లో కూడా : ఈ మాఫియా గేమ్ కేవలం మన హైదరాబాద్?లోనే కాదు దేశంలోని ప్రధాన నగరాల్లోనూ ట్రెంట్ అవుతోంది. ప్రధాన ఐటీ హబ్? బెంగళూరులో పెద్ద పెద్ద కేఫ్‌లలో ఈ ఈవెంట్లకు ఆడేందుకు ఏకంగా బుక్ మై షో ద్వారా టికెట్లను బుక్ చేసుకొని పాల్గొనవచ్చు. దేశ రాజధాని దిల్లీలో రాత్రివేళలో స్పెషలిస్ట్ గేమ్ కేఫ్?లు ఈ ఆటకు ఆతిథ్యం అందిస్తున్నాయి. ముంబయిలోని అంధేరి, జుహూ ప్రాంతాల్లో మాఫియా నైట్స్‌ను గేమింగ్ క్లబ్‌లలో వినూత్నంగా నిర్వహిస్తున్నారు. నేరుగానే కాకుండా మొబైల్‌లో ఆడేందుకు మాఫియా నైట్స్ పేరుతో యాప్స్ కూడా అందుబాటులో ఉన్నాయి.

# చిన్నారులకు ప్రాణం పోస్తున్న సత్యసాయి ఆస్పత్రి.. విజయ్, హరీశ్ ప్రశంసలు

**సిద్దిపేట, జులై 4:** జిల్లాలోని కొండపాక సత్య సాయి సంజీవని శిశు హృదయాలయ హాస్పిటల్‌ను సినీ నటుడు విజయ్ దేవరకొండ, మాజీ మంత్రి హరీశ్ రావు సందర్శించారు. ఆస్పత్రిలో 500 మంది చిన్నారులకు గుండె ఆపరేషన్లు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి మాట్లాడుతూ.. దేశవ్యాప్తంగా ప్రతి ఏటా 6000 గుండె ఆపరేషన్లు జరుగుతున్నాయని తెలిపారు. ఇక్కడెక్కడి నుంచో పిల్లలు సత్యసాయి ఆస్పత్రికి వచ్చి చికిత్స చేయించుకుంటున్నారన్నారు. ప్రతి మనిషి తనకు చేతనైన సాయం చేయాలని... మనం చేసిన మంచే చివరకు మిగులుతుందని చెప్పుకొచ్చారు.తన ఏడాది జీతాన్ని ఈ దేవాలయానికి(సత్యసాయి ఆస్పత్రి) విరాళంగా ఇస్తున్నట్లు హరీశ్ ప్రకటించారు. పుట్టిన బిడ్డ



గుండెలో రంధ్రం ఉంది, ప్రాణాలు నిలవడం కష్టం అన్న స్థితిలో వారికి ప్రాణాలు పోస్తే.. ఆ చిన్నారి ప్రాణాలతో పాటు వారి తల్లిదండ్రులు ప్రాణాలనూ కాపాడినట్లు అవుతుందన్నారు. ఈ ఆస్పత్రిని రాబోయే రోజుల్లో రీసెర్చ్ సెంటర్‌గా అభివృద్ధి చేస్తామని చైర్మన్ చెప్పారన్నారు. తెలంగాణ నుంచి స్వతహాగా హీరోగా ఎదిగిన వ్యక్తి విజయ్ దేవరకొండ అని.. ఎంత ఎదిగినా ఒదిగి ఉండే స్వభావం ఆయనదని కొనియాడా రు. కరోనా సమయంలో వేలాది మందికి సాయం అందించారని గుర్తుచేశారు. ఒకటో తరగతి నుంచి పదో తరగతి వరకు సత్యసాయి స్కూల్లోనే విజయ్ దేవరకొండ చదివారన్నారు. ఇక్కడ కులం, మతం లేదని.. ఆపదలో ఉన్న పిల్లలకు సేవలందిస్తున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు.వారి సేవలు వెలకట్టలేనివి: విజయ్ దేవరకొండఅనంతపురంలో ఓ వ్యక్తి ఏర్పాటు చేసిన వ్యవస్థ ఎన్నో రకాల సేవలందిస్తోందని హీరో విజయ్ దేవరకొండ అన్నారు. 'ఈరోజు నేను ఇలా ఉన్నానంటే సత్యసాయి స్కూల్లో అందించిన విద్యే కారణం. కొందరు వ్యక్తులు చూపించే ప్రేమ, దయ వల్ల అనేక మంది జీవితాలు మారిపోతాయి. అలాంటి ప్రేమను చూపించిన గొప్ప వ్యక్తి సత్యసాయి. ఇక్కడ చికిత్స పొందిన చిన్నారులు రేపు ఎలాంటి మార్పులు తీసుకొస్తారో సమాజం చూస్తుంది. ఒక లీడర్ తీసుకున్న నిర్ణయం ఈ ప్రాంతానికి, పిల్లల వైద్యానికి ఎంతో మేలు చేస్తోంది. హరీశ్ రావు తీసుకున్న నిర్ణయం, శ్రమ వల్ల ఇంత గొప్ప ఆస్పత్రి ఇక్కడికి వచ్చింది. చైర్మన్ శ్రీనివాస్, ఆయన వైద్య బృందం చేస్తున్న సేవలు విజయ్ దేవరకొండ కొనియాడారు.

# ఎస్.ఐ.ఆర్ ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలి



**మిర్యాలగూడ, జూలై 04 :** ఎస్.ఐ.ఆర్ ప్రక్రియను బీఎల్‌ఓలు, అధికారులు సమిష్టిగా పారదర్శకంగా నిర్వహించాలని నల్లగొండ జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ అన్నారు. శనివారం పట్టణ శివారులోని నందిపాడులో ఇంటింటి సర్వేను పరిశీలించి పలు సూచనలు చేశారు. అర్హులైన వారి ఒక్క ఓటు కూడా మిస్ కాకుండా బీఎల్‌ఓలు ఇంటింటి సర్వేలో నమోదు చేయాలని సూచించారు. రాజకీయ పక్షాల నాయకులు ఎస్.ఐ.ఆర్ ప్రక్రియకు సహకరించాలని కోరారు. అధికారులు క్షేత్రస్థాయిలో ఎప్పటికప్పుడు పరిశీలన జరిపి ఎటువంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. ఫారాలు నింపి క్రమంలో నిరక్షరాస్యులు ఉన్నట్లయితే బి ఎల్ ఓ బాధ్యత తీసుకుని సరైన సమాచారాన్ని ఓటర్ల నుండి తీసుకుని ఫారాలను పూర్తి చేసి అప్‌లోడ్ చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తాసీల్దార్, ఆర్ఐ ఉన్నారు.

# బీఆర్ఎస్ బలోపేతానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలి



**ఇల్లెందు, జూలై 04 :** గ్రామాలలో బీఆర్ఎస్ బలోపేతానికి పార్టీ ప్రతి ఒక్క కార్యకర్త, నాయకులు కృషి చేయాలని మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అన్నారు. శనివారం ఇల్లెందు నియోజకవర్గ బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ఇల్లెందు మండల బీఆర్ఎస్ బీఎల్‌ఏ లతో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఓటరు సవరణ అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. నియోజకవర్గ పరిధిలో ప్రతి మండలం, ప్రతి మండలంలో ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో అన్ని గ్రామాలలో బీఆర్ఎస్ పార్టీ బి ఎల్ ఏ లు, నాయకులు, కార్యకర్తలు సమిష్టిగా కలిసి తమ పరిధిలోనే ఓటరు సవరణ కార్యక్రమంలో పాల్గొని వారికి అవగాహన కల్పిస్తూ ముందుకు సాగాలని సూచించారు. అవగాహన కల్పించాలని గ్రామాలలో విరివిగా ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్క ఓటరుకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# 100 రోజుల్లో 185 కేసులు కల్తీ ఆహారంపై హెచ్-ఫాస్ట్ పంజా

**హైదరాబాద్:** ప్రజల ఆరోగ్యంతో చెలగాటమాడుతున్న కల్తీ మాఫియాపై పోలీసులు భారీ స్థాయిలో ఉక్కుపాదం మోపుతున్నారు. నగరంలో నాసిరకం, కల్తీ ఆహార పదార్థాల తయారీ, విక్రయాలను అరికట్టేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన హైదరాబాద్ ఫుడ్ అడల్ట్రేషన్ సేఫ్టీ టీమ్ ( హెచ్ ఫాస్ట్ ) టీమ్ కేవలం 100 రోజుల్లోనే సంచలన ఫలితాలు సాధించింది. మార్చి 19వ తేదీ నుంచి చేపట్టిన ప్రత్యేక తనిఖీల్లో మొత్తం 185 కేసులు నమోదు చేసి.. 121 టన్నులకుపైగా కల్తీ, నాసిరకం ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకున్నట్లు అధికారులు వెల్లడించారు.టాస్క్‌ఫోర్స్ డీసీపీ ఆధ్వర్యంలో 36 మంది సభ్యులతో పనిచేస్తున్న




హెచ్ ఫాస్ట్ బృందం జీహెచ్ఎంసీ ఫుడ్ సేఫ్టీ అధికారులతో కలిసి హోటళ్లు, రెస్టారెంట్లు, బేక రీలు, ఆహార తయారీ కేంద్రాలు, గోదాములు, ఐస్‌క్రీమ్ ఫ్యాక్టరీలు, హాస్టల్ కిచెన్లు, వాటర్ ప్లాంట్లపై విస్తృతంగా దాడులు నిర్వహించింది. ఈ తనిఖీల్లో ప్రజల ఆరోగ్యానికి తీవ్ర ముప్పు కలిగించే అనేక ఆహార పదార్థాలు వెలుగులోకి రావడం అధికారులను సైతం ఆశ్చర్యానికి గురిచేసింది.స్వాధీనం చేసుకున్న వాటిలో 27 వేల కిలోల నాసిరకం అల్లం వెల్లుల్లి పేస్ట్, 25 వేల కిలోల రసాయనాలతో కృత్రిమంగా పండించిన పండ్లు.. 60 టన్నులకు పైగా చికెన్ వ్యర్థాలు, 15 టన్నుల నాసిరకం మాంసం.. 9,260 కిలోల నిల్వ పచ్చళ్లు.. కల్తీ ఖోవా, టీ పొడి, పన్నీర్, క్రీమ్, నెయ్యి, పెరుగు వంటి పదార్థాలు ఉన్నాయి. ముఖ్యంగా పన్నీర్ తయారీలో ప్రమాదకర రసాయనాలు వినియోగి స్తున్నట్లు అధికారులు గుర్తించారు.ప్రాంతాల వారీగా చూస్తే రాజేంద్రనగర్ జోన్‌లో అత్యధి కంగా 55 కేసులు, గోల్కొండలో 44, సికిం ద్రాబాద్‌లో 35, చార్మినార్‌లో 21, శంషా బాద్‌లో 13, జూబ్లీహిల్స్‌లో 12, ఖైరతాబాద్‌లో 5 కేసులు నమోదయ్యాయి. అదనంగా మరో 247 కేసులను ఫుడ్ సేఫ్టీ విభాగానికి తదుపరి చర్యల కోసం బదిలీ చేశారు.

printed published and owned by CHILVERA SHIVAKUMAR and printed JWAALA PRINTERS H.NO.- 10-15/1/A, KUMMARI GAINI,MANDAL PAPANNAPETA, DISTRICT, MEDAK, TELANGANA- 502303- Gmail.medaktoday94@gmail.com,Editor: CHILVERA SHIVAKUMAR. RNI NO.TELTEL. 2023 ,88524, 9948265095.9494117870..